Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# గృహ ...వ్యవసాయ...విద్యుత్ ఛార్జీలు యదాతథం

## ఏపీఈపీడీసీఎల్‌కు పెరుగుతున్న విద్యుత్ చార్జీలతో రూ.200.65 కోట్ల ఆదాయం

గృహాలకు, వ్యవసాయ దారులకు విద్యుత్ చార్జీల పెంపుదల లేదని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ పేర్కొన్నారు. కుటీర పరిశ్రమలకు, వీదిదీపాలకు వినియోగించే విద్యుత్ చార్జీలలో ఎలాంటి మార్పులేదని స్వల్పంగా వాణిజ్య,పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఛార్జీలు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ చార్జీలతో అన్ని రంగాలనుంచి రూ.200.65 కోట్ల రూపాయాలు అదనపు ఆదాయం సమకూరుతుందని ఆయన శుక్రవారం విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్సీ) ఆమోదించిన దరల ప్రకారం అంచనాలు రూపొందించగా సంస్థకు కొన్ని రంగాల వినియోగ దారులకు స్వల్పంగా దరలు పెంచడం వల్ల లో టెన్షన్, హై టెన్షన్ వినియోగదారులనుంచి రూ. 200.65 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని అంచనాలు వేశామని పేర్కొన్నారు. ప్రస్తుత దరల ప్రకారం రూ.2379.43 కోట్ల రూపాయలు వస్తుందని పెరిగిన దరలతో 2580.08 కోట్ల రూపాయలు ఆదాయానికి పెరుగుతందని ఆయన తెలిపారు. గత నెల 24న ఏలూరులో జరిగిన ఏపీఈఆర్సీ బహిరంగ విచారణ సదస్సులో 2010-11కు సమర్పించిన రిటైల్ సరపరా ధరలపై రూ.4717.26 కోట్లు ఆదాయ అవశ్యకత ప్రతిపాదించగా ఏపీఈఆర్సీ రూ.3736.75 కోట్లకు అనుమతించిందని మరో రూ.272.66 కోట్లు సబ్సీడీ (రాయితీ) ప్రభుత్వం ఇవ్వడానికి అంగీకరించిందని ఆయన తెలిపారు.

లో టెన్షన్ కేటగిరి 2 లో గృహవినియోగం కానివి, వాణిజ్య వినియోగం విభాగానికి మొదటి 50 యూనిట్ల వరకు, 51 యూనిట్ల నుంచి 100 యూనిట్లకు ఎలాంటి ధర పెంపుదల చేయలేదు. 100 యూనిట్లు దాటిన తరువాత రూ.6.20 ఉన్న దర స్వల్పంగా 30 పైసలు పెంచడం వల్ల అంటే రూ.6.50 రూ.7.32 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. లో టెన్షన్ (ఎల్‌టి-3)(ఏ అండ్ బి) పారిశ్రామిక వినియోగంలో ప్రస్తుం ఉన్న ధరను రూ. 3.75 నుంచి రూ.4.13 పెంచడం వల్ల సంస్థకు రూ.10.59 కోట్ల ఆదాయం పెరుగుతుంది. హై టెన్షన్ పారిశ్రామిక విద్యుత్ రేట్లు పెంచడం వల్ల అదనంగా 182 కోట్లు ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుత రేట్ల ప్రకారం హెచ్.టి.వినియోగదారులనుంచి 1775.47 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది పెరిగిన రేట్లతో రూ. 1958.00 కోట్లు ఆదాయం వస్తుంది.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam,Eluru,RJY,VZM,SKLM.

PNo: CCW/APEPDCL/Issued on Date:23-07-10